

జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

మంగళవారం,
07-10-2025

9

# రిజర్వేషన్లపై సర్వత్రా ఉత్కంఠ..

### తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చూపు..
### తెలంగాణ హైకోర్టు తీర్పుపై ఉత్కంఠ

(టైమ్స్ ఆఫ్ వార్త - ప్రత్యేక ప్రతినిధి ఖాజా భాయి)




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 26న జారి చేసిన జీ వో ఎంఎస్ నెంబర్ 9(బిసి 42శాతం, ఎస్సీ 15 శాతం, ఎస్టి 10% మొత్తం 67%) రద్దు చేయాలంటూ వంగ గోపాల్ రెడ్డి అనే పిటిషనర్ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌ను విచారించిన సుప్రీంకోర్టు జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలు విచారించి ఆయన వేసిన పిటిషన్ ను మంగళవారం కొట్టివేసింది. ఈ విషయాన్ని తెలంగాణ హైకోర్టులో కొనసాగించాలని అనుమతించింది. తెలంగాణ హైకోర్టులో ఇప్పటికే పిటిషన్లు ఉన్నాయని అక్కడనే విచారణ చేపట్టాలని వారి తీర్పులో స్పష్టం చేసింది. ఈ తీర్పు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి తాత్కాలిక వూరట కల్పించినప్పటికీ తెలంగాణ హైకోర్టు ఈనెల 8న వెలువరించే తీర్పు కీలకం కానున్నది. తెలంగాణ హైకోర్టు ఇప్పటికే జీఓఎంఎస్ నెంబర్.9 పై ఇప్పటికే కొందరు వేసిన కేసులో స్టే ఇవ్వకుండా విచారణ జరిపి ఈనెల 8న తీర్పు ఇచ్చేందుకు ఆదేశించిన విషయం తెలిసిందే. రాష్ట్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీ చేసినప్పటికీ హైకోర్టులో వేసిన పిటిషన్లు కొనసాగుతాయని ఉత్తర్వులు వెలువరించిన విషయం తెలిసిందే. ప్రభుత్వం ఇప్పటికే (సెప్టెంబర్ 26,2025) న జారీ చేసిన జీవో 9. చట్టబద్ధతపై రాష్ట్ర హైకోర్టు తీర్పు ను ఇవ్వనున్నది. గతంలో సుప్రీంకోర్టు (50 శాతం) కంటే ఎక్కువ రిజర్వేషన్ల ఉల్లంఘనపై సుప్రీం కోర్ట్ జారీ చేసిన మార్గదర్శకాలను రాష్ట్ర హైకోర్టు అనుమతిస్తుందా లేదా అన్న విషయంపై వేచి చూడాల్సిందే.. ఇంద్ర సాహ్నీ అండ్ అదర్స్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా (16 నవంబర్ 1992) లో, భారతదేశంలోని వివిధ రాష్ట్రాలలో అమలౌతున్న రిజర్వేషన్ల విధానాలపై సుప్రీంకోర్టు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పు. దీన్నే మండల కమిషన్ తీర్పు అని దేశవ్యాప్తంగా పిలుస్తారు. ఈ చారిత్రాత్మక తీర్పు రిజర్వేషన్ల అమలుకు సంబంధించి కీలక మార్గదర్శకాలను నిర్దేశించింది. 9మంది సుప్రీంకోర్టు జడ్జిల రాజ్యాంగ ధర్మాసనం ఈ కేసును అప్పట్లో విచారించింది.(6 : 3) మెజార్టీతో కీలక తీర్పును వెలువరించింది. 50% కంటే ఎక్కువ రిజర్వేషన్లు కూడదని స్పష్టంగా నిర్దేశించింది. దీన్ని రాజ్యాంగ సమతుల్యతకు అనుగుణంగా పరిగణించబడుతుంది. ఈ సుప్రీంకోర్టు ఆదేశాలను తొలగించాలంటే అసాధారణ పరిస్థితులున్నాయని ప్రభుత్వాలు న్యాయస్థానాలకు వివరించాలి. ఉన్నత న్యాయస్థానాలు అసాధారణ పరిస్థితులు లేవని 2021 లో (మరాఠా కోటా) బీహార్లో (2024 పాట్నా హైకోర్టు)భావించడం ద్వారా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు 50శాతం మించి రిజర్వేషన్ల కోసం చేసిన ప్రయత్నాలను కొట్టివేయబడ్డాయి. తెలంగాణ ప్రభుత్వం (ఆగస్టు 31 2025) న జారీచేసిన జీవో,(గవర్నర్ ఆసెంట్ పెండింగ్)50 శాతాన్ని బ్రేక్ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. తెలంగాణ హైకోర్టు, సుప్రీం కోర్ట్ మార్గదర్శకాలను పాటించాల్సి ఉంటుంది. అయితే రాష్ట్ర ప్రభుత్వం స్లీప్ సి సర్వే ద్వారా (బిసిలు 56.33 శాతం పాపులేషన్) ఆధారంగా హైకోర్టులో వాదించవచ్చు. అయితే ఈ వాదన సుప్రీంకోర్టు విధించిన పరిమితిని మించడానికి సరిపోక పోవచ్చు. రిజర్వేషన్లు ఆర్టికల్ 16(4) ఉద్యోగాల్లో వెనుకబాటు తరగతులకు రిజర్వేషన్, ఆర్టికల్ 15 (4) విద్యలో ప్రత్యేక ఏర్పాట్లకు అనుగుణంగా ఉండాలని చెప్పింది. రిజర్వేషన్ల విధానం సమాజంలో సమానత్వాన్ని సాధించడానికి సాధారణంగా ఉండాలి కానీ అది సామాజిక సమతుల్యతను దెబ్బ తీయకూడదని రాజ్యాంగం నిర్దేశించింది. రిజర్వేషన్ విధానంలో 50 శాతం పరిమితిని ప్రాథమిక సిద్ధాంతంగా స్థిరపరిచింది. దీన్ని ఉల్లంఘించే ఏ రాష్ట్ర చట్టమైన సవాలును ఎదుర్కోవాల్సిందే నని రాజ్యాంగం స్పష్టం చేసింది. ఇదిలా ఉండగా ఇంద్ర సాహ్నీ తీర్పు 1992 ప్రకారం ప్రభుత్వాలు ప్రతిపాదించే రిజర్వేషన్లు 50శాతం దాటకూడదు. అసాధారణ పరిస్థితిలో ( ఎక్సెప్షనల్ సర్క్యుమాస్టన్సెసెస్ ) లేనిదే తెలంగాణ ప్రభుత్వం జీవో 9 ద్వారా బీసీలకు 42 శాతం, ఎస్సీలకు 15%, ఎస్టిలకు 10 శాతం మొత్తం 67% రిజర్వేషన్ లను ప్రతిపాదించింది. ఇది సుప్రీంకోర్టు మార్గదర్శకాలను ఉల్లంఘిస్తుందని పిటిషనర్లు సుప్రీంకోర్టు, రాష్ట్ర హైకోర్టులో వాదిస్తున్నారు. అక్టోబర్ 8న,రాష్ట్ర హైకోర్టు విలువరించే తీర్పు, ప్రభుత్వం జారీ చేసిన జీవోను రద్దు చేస్తున్నదా?,లేక గతంలో 2021 లో మారాట రిజర్వేషన్ కోటా, 2024 బీహార్ కోటా వంటి కేసుల్లో 50% పరిమితిని దాటిన రిజర్వేషన్లను కోర్టులు కొట్టి వేయడం జరిగిందన్న విషయం పాఠకులకు తెలిసింది. హైకోర్టులో పిటిషనర్లు వాదిస్తున్నట్లుగా మొత్తం రిజర్వేషన్లు 67 శాతానికి తీసుకెళ్తుంది. ఇది రాజ్యాంగం ఆర్టికల్ 14 (సమానత్వం) 243 డి,243 టి,లను ఉల్లంఘిస్తుందని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు వాదిస్తున్నట్లు తెలిసింది.ఇంద్రా సాహ్నీ తీర్పులో 50 శాతం పరిమితి (అసాధారణ పరిస్థితి లేకుండా ఉండకూడదు. ఏది ఏమైనా రాష్ట్ర జనాభాలో ఘననీయంగా 56శాతం పైగా బీసీ జనాభా ఉన్నందున హైకోర్టు తీర్పు ప్రభుత్వానికి అనుకూలంగా వస్తే ప్రభుత్వం పెంచిన రిజర్వేషన్ల ద్వారా రాజకీయ ప్రయోజనం పొందే అవకాశం ఉన్నదని రాజకీయ పరిశీలకు భావిస్తున్నారు. ఏది ఏమైనా ఈనెల 8న హైకోర్టు వెలువరించే తీర్పు కోసం వేచి ఉండాల్సిందే. హైకోర్టు తీర్పుకు అనుగుణంగా రాష్ట్రంలోని ప్రతిపక్షాలైన బిజెపి, బిఆర్ఎస్ లు కాంగ్రెస్ ప్రభుత్వంతో ఎన్నికల్లో ఎలా వ్యవహరించాలని వ్యూహ రచనలను రచించుకుంటున్నాయి. కార్యచరణ ప్రణాళిక సిద్ధం చేసుకుంటుంది.

## ఐసీసీ టోర్నీల్లో ప్రతిసారి
## భారత్, పాకిస్థాన్ మ్యాచ్ నిర్వహించొద్దు

భారత్- పాకిస్థాన్ క్రికెట్ మ్యాచ్‌పై ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ మైక్ అథర్టన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రతీ ఐసీసీ టోర్నీలో భారత్ - పాక్ మ్యాచ్ పెట్టడం అవసరమా? అంటూ ప్రశ్నించారు. ఒకప్పుడు క్రికెట్ దౌత్యానికి మార్గంగా ఉండేదని, ఇప్పుడు అందుకు విరుద్ధంగా మారిందన్నారు. ఇరు జట్ల మధ్య పోరు ఉద్రిక్తతలకు దారి తీస్తోందని వ్యాఖ్యానించారు."ప్రతిసారి ఐసీసీ టోర్నీల్లో భారత్- పాకిస్థాన్ మ్యాచ్ అవసరం లేదు. ఈ మ్యాచ్ జరుగుతుంది కాబట్టే ఐసీసీకి భారీగా ఆదాయం వస్తోంది. ప్రస్తుతం 2023-27 బ్రాడ్‌కాస్ట్ హక్కుల విలువ సుమారుగా 3 బిలియన్ డాలర్లుగా ఉంది. ఐసీసీ బ్యాలెన్స్ షీట్‌కు భారత్ - పాక్ మ్యాచ్‌లే కీలకం. కానీ ఇప్పుడైనా ఈ ట్రెండ్‌కి ఫుల్‌స్టాప్ పెట్టాలి. వచ్చే టోర్నీలోనైనా ప్రతిసారీ ఇరుజట్లను తలపడే ప్రయత్నం చేయొద్దు. ఇలా చేస్తే ప్రేక్షకుల్లోనూ ఆసక్తి తగ్గిపోతుంది" అని అన్నారు.ఇక పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్‌తో ఎలాంటి సంబంధాలు పెట్టుకోకూడదని కేంద్రం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. అయినా ఆసియా కప్‌లో ఏసీసీ నిబంధనల ప్రకారం టీమ్ఇండియా పోటీలో పాల్గొనాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో ఐసీసీ షెడ్యూల్‌పై అథర్టన్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి.ఇటీవల ఆసియా కప్?లో భాగంగా వరుసగా భారత్ - పాకిస్తాన్ జట్ల మధ్య మ్యాచ్‌లు జరిగాయి. మొదటి రెండు మ్యాచ్‌ల్లో వివాదాలు తలెత్తగా ఫైనల్లో పాక్‌ను చిత్తుగా ఓడించిన భారత్ ఛాంపియన్‌గా నిలిచింది. ఇక మహిళల వన్డే ప్రపంచకప్‌లోనూ భారత మహిళల జట్టు పాకిస్థాన్?తో తలపడింది. ఆదివారం జరిగిన మ్యాచ్?లో 88 పరుగుల తేడాతో పాకిస్థాన్?ను మట్టికరిపించింది. రిచా ఘోష్, హర్లీన్‌లు రాణించడంతో మెరుగైన లక్ష్యాన్ని నిర్దేశించిన భారత్ క్రాంతి గౌడ్ అద్భుత బౌలింగ్‌తో ప్రత్యర్థిని చుట్టేసింది. టోర్నీలో హర్మన్‌ప్రీత్ జట్టుకు ఇది వరుసగా రెండో విజయం కావడం విశేషం.ఇదిలా ఉండగా భారత మహిళల వన్డేకప్?లో? సంచలనం సృష్టించిన క్రాంతి గౌడ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. భారత్?, పాక్? మధ్య జరుగుతున్న చర్చలన్నింటినీ తాను పట్టించుకోనని స్పష్టం చేసింది.

## మాజీ కౌన్సిలర్ సలావుద్దీన్ టువీలర్‌ను ఎత్తుకెళ్లిన దొంగలు

### టౌన్ పోలీసులకు ఫిర్యాదు
### కేసు నమోదు చేసుకొని విచారిస్తున్న టౌన్ సిఐ రమేష్






**టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి జిల్లా ప్రతినిధి**

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదురుగా కలిగి ఉన్న తోళ్లబస్తి లో భువనగిరి మున్సిపల్ 27వ వార్డ్ కౌన్సిలర్ గృహ సముదాయం ముందు పార్క్ చేసిన టూ వీలర్ వాహనాన్ని ఆదివారం రాత్రి దొంగలు ఎత్తుకుపోయారు. ఈ మేరకు ఆయన సోమవారం సిఐ రమేష్ తో కలిసి లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. తాను ఎప్పటిలాగే తన ఇంటి ముందర కలిగి ఉన్న పార్కింగ్లో తన టు వీలర్ వాహనాన్ని పార్క్ చేసి ముంచుతారని ఫిర్యాదులు పేర్కొన్నారు. తన ఇంటి ముందర ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించగా వాహనాల దొంగలు ద్విచక్ర వాహనంపై వచ్చిన ముగ్గురు దొంగలు వాహనాన్ని ఆపి, అటు ఇటు పరిశీలించి తన ఇంటి ముందు పార్కింగ్ చేసిన వాహనాన్ని తీసుకొచ్చి, ఒకరేమో తన వాహనపై కూర్చోగా, వారు తెచ్చుకున్న వాహనాన్ని స్టార్ట్ చేసి కాలుతో తోసుకుంటూ వెళ్లి పోయినట్లు స్పష్టంగా సీసీ కెమెరాలో స్పష్టంగా దొంగల చిత్రాలు కనిపిస్తున్నాయి., ఇద్దరేమో వారు తీసుకొచ్చుకున్న మోటార్ సైకిల్ పై కూర్చుని, దొంగిలించిన టూ వీలర్ను తోసుకుంటూ తీసుకెళ్లడం సీసీ కెమెరాలు స్పష్టంగా కనిపిస్తుంది. ఈ మేరకు పట్టణ సిఐ కేసు నమోదు చేసుకొని సమగ్రంగా విచారిస్తున్నట్లు తెలిపారు. అంతేగాక పట్టణంలో అనుమానాస్పద వ్యక్తులు ఎవరైనా ఆయా పరిసర ప్రాంతాల్లో సంచరిస్తున్నట్లు కనిపిస్తే వెంటనే గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేయాలని పట్టణ సిఐ రమేష్ విజ్ఞప్తి చేస్తున్నారు. అనుమానంగా వార్డులలో, తిరుగుతున్న అపరిచితులను గుర్తించి వెంటనే పట్టణ సి ఐ నెంబర్. 87 12 66 2471 కు సమాచారం ఇవ్వాలని సిఐ రమేష్ కోరారు.

## భారత్ -పాకిస్థాన్ మ్యాచ్‌లో
## వింతైన సంఘటనలు

2025 మహిళల ప్రపంచ కప్‌లో ఆదివారం పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత్ ఘన విజయం సాధించింది. సాధారణంగా ఇండో- పాక్ మ్యాచ్ అంటేనే కాంట్రవర్సీలు ఉంటాయి. తాజాగా మహిళల మ్యాచ్‌లోనూ ఇలాంటి సంఘటనలే జరిగాయి. ఈసారి భారత్- పాక్ మ్యాచ్‌లో ఒకటి,రెండు కాదు నాలుగు వింత సంఘటనలు జరిగాయి.2025 ఆసియా కప్‌లో పాక్‌ఆటగాళ్లతో భారత పురుషుల జట్టు కరచాలనం చేయలేదు. అదే విధానాన్ని భారత మహిళా జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ ఫాలో అయ్యింది. టాస్ సమయంలో పాక్ కెప్టెన్ ఫాతిమా సనాతో కరచాలనం చేయలేదు. కనీసం ఒకరినొకరు చూసుకోలేదు.టాస్ సమయంలో ఇంకో అనూహ్యమైన సంఘటన జరిగింది. భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ కాయిన్‌ను గాల్లోకి విసిరినప్పుడు, పాక్ కెప్టెన్ ఫాతిమా టెయిల్స్ అని కాల్ ఇచ్చింది. అయితే, మ్యాచ్ రిఫరీ షాంద్రే ఫ్రిట్జ్ మాత్రం ఆమె హెడ్స్ అన్నట్లుగా చెప్పింది. టాస్ కూడా అనుకూలంగా రావడంతో ఫాతిమా అక్కడ జరిగిన పొరపాటును చెప్పే ప్రయత్నం చేయలేదు.ఈ మ్యాచ్‌లో మైదానం పురుగులతో నిండిపోయింది. దీని వల్ల ఆటకు అంతరాయం ఏర్పడింది. దాదాపు పావుగంట మ్యాచ్ ఆగిపోయింది. సిబ్బంది వచ్చి పిచికారి కొట్టి పురుగులను వెళ్లగొట్టారు. ఆ తర్వాత మ్యాచ్ ప్రారంభం అయ్యింది.మ్యాచ్‌లో పాక్? బ్యాటర్ మునిబా అలీ రనౌట్ వివాదాస్పదం అయ్యింది. పాక్ ఇన్నింగ్స్‌లో నాలుగో ఓవర్ చివరి బంతికి మునీబ్ అలీని థర్డ్ అంపైర్ రనౌట్‌గా ప్రకటించాడు. నిజానికి, క్రాంతి గౌర్ వేసిన బంతి మునీబా ప్యాడ్‌ను తాకి గల్లీలోకి ఎగిరింది. అక్కడే ఫీల్డింగ్ చేస్తున్న దీప్తి శర్మ బంతిని తీసుకొని స్టంప్స్‌పైకి విసిరింది. మునీబా క్రీజు లోపల తన బ్యాట్‌ను పైకెత్తి చూస్తుండగా అది ఆమెకు తగిలింది. ఆ తర్వాత థర్డ్ అంపైర్ ఆమెను ఔట్‌గా ప్రకటించాడు. ఇది కాస్త కాంట్రవర్సీ అయ్యింది.పాక్‌పై టీమ్ఇండియా 88 పరుగుల తేడాతో గ్రాండ్ విక్టరీ కొట్టింది. 248 పరుగుల ఛేదనలో దిగిన పాకిస్థాన్ 43 ఓవర్లలో 159 పరుగులకు ఆలౌట్ అయ్యింది. పాక్ బ్యాటర్లలో సిద్రా అమిన్ (81 పరుగులు) రాణించింది. ఆమెనే పాక్?లో టాప్ స్కోరర్. సిద్రా పోరాటంతో పాక్ గేమ్‌లోకి వచ్చినట్లు కనిపించింది.

## రోహిత్ శర్మపై
## మాజీ క్రికెటర్ దినేశ్ కార్తీక్ ప్రశంసల జల్లు




టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మపై మాజీ క్రికెటర్ దినేశ్ కార్తీక్ ప్రశంసల జల్లు కురిపించాడు. పెద్ద మ్యాచ్‌లు ఎలా గెలవాలో టీమిండియాకు రోహిత్ శర్మ నేర్పించాడని కొనియాడాడు. వన్డే సారథ్య బాధ్యతల నుంచి రోహిత్ శర్మను తప్పించిన నేపథ్యంలో తన ఫేస్‌బుక్ వేదికగా మాట్లాడిన దినేశ్ కార్తీక్.. రోహిత్ సేవలను కొనియాడాడు. రోహిత్ శర్మ గొప్ప సారథి అని చెప్పుకొచ్చాడు.'రోహిత్ శర్మకు థ్యాంక్స్. మీరు వ్యూహాత్మకంగా చతురత కలిగిన అద్భుతమైన కెప్టెన్. ఎంతో స్నేహపూర్వకంగా ఉన్నారు. అందరిని కలుపుకుపోయారు. ఆటగాళ్లు ఎలాంటి ఒత్తిడి లేకుండా సౌకర్యంగా ఉండేలా చేశారు. పెద్ద టోర్నీల్లో అతి ముఖ్యమైన మ్యాచ్‌ల్లో గెలవడానికి ఏమి అవసరమో ప్రస్తుత జట్టుకు నేర్పించావు. కొన్నిసార్లు మేము వెనక్కి తగ్గేవాళ్లం. కానీ నువ్వు మాత్రం మమ్మల్ని ప్రోత్సహించేవాడివి. మరింత ముందుకు సాగి, ప్రత్యర్థిపై ఒత్తిడి తేవాలని, టైటిల్ వదిలేయకూడదని చెప్పేవాడివి.పెద్ద మ్యాచ్‌ల్లో కెప్టెన్‌గా మరింత బాధ్యత తీసుకొని బ్యాటింగ్ చేశావు. మనం ఆడిన చివరి 3 పెద్ద టోర్నీల్లో భారత ఒక మ్యాచ్ మాత్రమే ఓడింది. 2024 టీ20 ప్రపంచకప్, ఛాంపియన్స్ ట్రోఫీలో అజేయంగా ముందుకు సాగాం. 2023 వన్డే ప్రపంచకప్ ఫైనల్లో మాత్రమే ఓడాం. అదే జోరు ఇప్పుడూ కూడా చూస్తున్నాం. ఇటీవల యువ జట్టు ఆసియా కప్ గెలిచింది. ఆ స్ఫూర్తి మీరు అందించినదే. కెప్టెన్‌గా మీరు బాధ్యతలు చేపట్టినప్పటి కంటే జట్టును మెరుగైన స్థానంలో ఉంచారు. అది గొప్ప నాయకుడి లక్షణం.'అని దినేశ్ కార్తీక్ చెప్పుకొచ్చాడు. అక్టోబర్ 19 నుంచి టీమిండియా ఆస్ట్రేలియా పర్యటన ప్రారంభం కానుంది. మూడు వన్డేలు, ఐదు టీ20ల సిరీస్‌ల కోసం భారత్ అక్కడికి వెళ్లనుంది. నవంబర్ 8 వరకు కొనసాగే ఈ పర్యటనలో ముందుగా వన్డేలు.. ఆ తర్వాత టీ20 సిరీస్ జరగనుంది. ఇప్పటికే ఈ పర్యటనకు సంబంధించిన జట్లను భారత సెలెక్టర్లు ప్రకటించారు.టీమిండియా వన్డే సారథ్య బాధ్యతల నుంచి రోహిత్ శర్మను తప్పించి శుభ్‌మన్ గిల్‌ను కెప్టెన్‌గా, శ్రేయస్ అయ్యర్‌ను వైస్ కెప్టెన్‌గా నియమించారు. వన్డే ప్రపంచకప్ 2027 నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. కెప్టెన్సీ కోల్పోయినా ఆటగాడిగా రోహిత్ శర్మ జట్టులో చోటు దక్కించుకున్నాడు. విరాట్ కోహ్లీ కూడా రీఎంట్రీ ఇచ్చాడు. రవీంద్ర జడేజాపై వేటు వేసిన సెలెక్టర్లు నితీష్ కుమార్ రెడ్డికి అవకాశం కల్పించారు. సిరాజ్ వన్డే టీమ్‌లోకి రీఎంట్రీ ఇవ్వగా.. బుమ్రాకు రెస్ట్ ఇచ్చారు. ఆసియా కప్ 2025లో అసాధారణ ప్రదర్శన కనబర్చిన తిలక్ వర్మ.. టీ20లకే పరిమితమయ్యాడు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999